సర్వే కమీషనర్ ఆఫ్ వక్ఫ్, ఆంధ్ర ప్రదేశ్,
సర్వే కమీషనర్ అఫ్ వక్ఫ్ వారి కార్యాలయము
టి.జి. ప్లాజా, తాడేపల్లి, గుంటూరు జిల్లా .

# ప్రకటన

ఇందుమూలముగా అందరికి తెలియచేయునదేమనగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ సర్వే కమీషనర్ వారు అందుబాటులో యున్న ద్వితీయ సర్వే నివేదికల ఆధారముగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము లోని (13) జిల్లాలలోగల అన్-నోటిఫైడ్ వక్ఫ్ ఆస్తులు అనగా మసీదులు, ఈధ్గాహ్ లు, దర్గాలు, ముస్లిం గోరీలు, ఆషూరుఖానాలు వగైరాల యొక్క సరిహద్దులను అత్యాధునిక పరిజ్ఞానం మరియు ఉపగ్రహం ఆధారిత సాంకేతిక కలిగిన డి.జి.పి.యస్.తో సర్వే చేయుటకు పై కార్యాలయము సిబ్బంది, సంబంధిత జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్లు లేక మునిసిపల్ సర్వేయర్లు మరియు అధీకృత డీ.జి.పి.యస్ సర్వే ఏజెన్సీ వారు కొలతలు కొలిచి విస్తీర్ణములు నిర్ధారించుటకు హాజరు అగుదురు.

కావున అన్-నోటిఫైడ్ వక్ఫ్ ఆస్తులకు సంభందించిన వ్యక్తులు మరియు సంస్థలు, పైన తెలిపిన ఆధునిక సర్వే నందు హాజరై వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ నిమిత్తం వాటి హద్దుల ఖచ్చితత్వాన్ని గుర్తించటంలో తద్వారా సరైన మ్యాప్పులు తయారుచేయడంలో సహకరించవలసిందిగా పత్రికా ముఖంగా కోరుతున్నాం. సదరు మండల, మున్సిపాలిటీ మరియు పంచాయతీ పరిధిలో గల ద్వితీయ సర్వే వక్ఫ్ ఆస్తుల వివరములకు సంభందించిన ప్రతులు, రాష్ట్రములోని అన్ని తహసీల్దారు/ పంచాయతీ/ మునిసిపాలిటీ కార్యాలయములలోని నోటీసు బోర్డుల్లో వుంచటమైనది.

పై ప్రకటనకు సంబంధించి ఎటువంటి సమాచారము/ సందేహాలు గాని వున్నచో సంభందిత తహసీల్దారు/ మునిసిపాలిటీ మరియు సర్వే కమీషనర్ అఫ్ వక్ఫ్ కార్యాలయములను సంప్రదించగలరు.

సర్వే కమీషనర్ అఫ్ వక్ఫ్ కార్యాలయము ఫోన్ నంబర్లు

1. సర్వే కమీషనర్ అఫ్ వక్ఫ్ వారి కార్యాలయము : 08645 274057
2. అసిస్టెంట్ సర్వే కమీషనర్ అఫ్ వక్ఫ్ : 8639311575

Survey Commissioner of Waqf
TADEPALLI (V&M), Guntur Dist., A.P.

28/11/2018